## కించపరిచే విధంగా ఫేక్ ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు: ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక



అనంతపురం, ఆగష్టు 28 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు కూటమి య-ఎమ్.యల్.ఏ.దగ్గుపాటి కొంతమంది నాపైన సోషల్ మీడియాలోలేనిపోని వీడియో పెట్టిన ఆట్టి వారి పైన తప్పుడు ప్రచారం చేసే విధంగా ఫేక్ ఆడియో టేపులు విడుదల చేస్తే కఠిన చర్యలు తప్ప కుండా తీసుకుంటానని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు... తనపై దుష్ప్రచారం చేయడానికి కొంతమంది పనిగట్టుకొని ఇలాంటి ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.... ఇలాంటి వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఇప్పటికే కోరినట్లు ఆయన తెలిపారు.... తనకు ప్రజల్లో వస్తున్నఆదర్ణ మంచి పేరును చూసి ఓర్వలేక ఈ విధమైన నీచమైన ప్రచారానికి పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు... ఇలాంటి వారికి కార్యకర్తలు కూడా తగిన శాస్తి చేసే రోజు దగ్గరలోనే ఉంటుందన్నారు ...!

## వినాయకుని మండపాలకు 25 వేలు విరాళం



ఉరవకొండ, ఆగష్టు 28 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో వినాయకుని మండపాలకు మాజీ సర్పంచ్ బోదుపాటి గోవిందప్ప విరాళాలు అందజేశారు. పోతప్ప కట్ట ఉత్సవ కమిటీ, శివుని గుడి ఉత్సవ కమిటీ, గల్లీ క గణేష్ ఉత్సవ సమితి, ఆర్ డి టి యూత్ ఉత్సవ సమితి, కేశవ కాలనీ ఉత్సవ కమిటీలకు ఒక్కొక్క కమిటీకి రూ 5 వేలు విరాళాలు అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




ఉరవకొండ, ఆగష్టు 28 (అనంత ప్రభ)
రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అనంతపురంలో గురువారం పయ్యావుల శ్రీనివాసులు 26 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమంలో భాగంగా, మొత్తం 16,66,313 చెక్కులు 26 మందికి మంజూరయ్యాయి. వీటిని స్వయంగా శ్రీనివాసులు లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మేము మీ కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా ఉంటామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. ఆరోగ్య సమస్యల వల్ల ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఈ సహాయం అందిస్తున్నామన్నారు.

## తాడిపత్రి 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో డ్రైనేజ్ సమస్య క్లియర్ చేయించిన కౌన్సిలర్ మల్లికార్జున



తాడిపత్రి, ఆగష్టు 28 (అనంత ప్రభ)
తాడిపత్రి పట్టణం 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో.
ఎస్టిపి 2 వెళ్ళు డ్రైనేజ్ వాటర్ బ్లాక్ అయ్యి రోడ్డులో డ్రైనేజ్ వాటర్ ప్రవహిస్తూ ఉంటే. సంబంధిత మున్సిపల్ అధికారులను తెలియపరచి మిషన్ పెట్టి బ్లాక్ క్లియర్ చేయడం జరిగినది...
వార్డు ప్రజలకు నా యొక్క విన్నపం ఏమనగా దయచేసి అందరూ డ్రైనేజ్ వాటర్ లో కేవలం నీటిలో కరిగే పదార్థాలు మాత్రమే వెళ్లాలి తప్ప ఏ ఇతరత్రా పదార్థాలు వెళ్లినచో బ్లాక్ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రజలందరూ అండర్ డ్రైనేజీని ఇటువంటి చెత్తాచెదారం కలవనియకుండా జాగ్రత్తలు పాటిస్తే మనకు డ్రైనేజీ సమస్యలు అనేవి ఉండవు..

## మడకశిర స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపిన మారుతి నగర్ చిన్నారులు



మడకశిర, ఆగష్టు 28 (అనంత ప్రభ)
మడకశిర పట్టణంలోని 17వ వార్డు మారుతి నగర్ లోని ఐదు అడుగుల వినాయకుని విగ్రహాన్ని అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామనితెలిపారు, వినాయక చవితిరెండవ రోజు సందర్భంగా,పూజా కార్యక్రమం నిర్వహించిన అనంత ప్రభ విలేఖరి కృష్ణ కుటుంబ సభ్యులు, వినాయక చవితి పండుగ అనేది పవిత్రమైనది పురవీధుల్లోనూ మండపాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు అందజేసి విగ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలు పండగల జరుపుకుంటున్నారు

## సర్పంచ్ కుమ్మతి హనుమంతరెడ్డి కి జిల్లా కలెక్టర్ గౌరవ సత్కారం



కూడేరు ఆగష్టు 28 (అనంత ప్రభ
అనంతపురం జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పి. నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్మతి హనుమంతరెడ్డి కి శాలువ కప్పి సత్కరించారు.
జలస్వచ్ఛత, బాలల స్నేహపూర్వక గ్రామం, అలాగే సర్పంచ్ సంవాద్ యాప్ అభివృద్ధిలో ఆయన చేసిన కృషిని గుర్తించి, సర్పంచ్ సంవాద్ భారత ప్రభుత్వ (క్యూ సి ఐ) అడ్వైజరీ కమిటీ సభ్యునిగా ఎంపికైన సందర్భంలో సన్మానం జరిగింది. భారత ప్రభుత్వ క్యూసీఐ లో సిఎస్ఆర్ చొరవ వంటి ప్రాజెక్టుకు కీలక నిర్ణయాలు చేయడంలో దేశవ్యాప్తంగా దాని సానుకూల ప్రభావాన్ని నిర్ణయించడంలో వీరి ఆదేశం చాలా కీలకంగా ఉంటుందని స్వయం ప్రతిపత్తి సంస్థ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ సి పి డి నాగలక్ష్మి, డి ఎం సి శ్రీదేవి, డి సి పి ఓ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఈ గుర్తింపు నా వ్యక్తిగత విజయమే కాకుండా మా పి. నారాయణపురం గ్రామ ప్రజల కృషికి నిదర్శనం. గ్రామాభివృద్ధి కోసం ఈ గుర్తింపు మరింత ఉత్సాహాన్నిస్తుంది" అని ఆయన తెలిపారు.

## విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించిన సిపిఎం పార్టీ




కూడేరు ఆగష్టు 28 (అనంత ప్రభ
కూడేరు మండలంలోని సిపిఎం పార్టీ ఆఫీసు నందు విద్యుత్ అమరవీరులకు పూలహారం వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని బషీర్బాగ్ లో జరిగిన పోరాటంలో తుపాకీ తూటాలకు బలైన కామ్రేడ్ బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలహార వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని అనేక పోరాటాలు చేసినప్పటికీ విద్యుత్ చార్జీలు తగ్గించకపోవడంతో పెద్ద ఎత్తున ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు మధ్యతరగతి ఉద్యోగులు మేధావులు వ్యతిరేకించారన్నారు ఆ పోరాటంలో చనిపోయిన కామ్రేడ్స్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో అదనపు బారాలు మోపుతున్నదని దీనిని వ్యతిరేకించి రానున్న కాలంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటాలకు శ్రీకారం చుడతామన్నారు ప్రస్తుతం ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజల పైన బలవంతంగా స్మార్ట్ మీటర్లు తీసుకోవాలని ఒత్తిడి చేస్తుందన్నారు అందులో భాగంగా కూడేరు మండలంలోని కడదరకుంట తదితర గ్రామాలలో విద్యుత్ అధికారులు బలవంతంగా 1850 రూపాయలు కట్టమని ఒత్తిడి చేస్తున్నారన్నారు ఈ విధానాన్ని అధికారులు ఇలాగే కొనసాగిస్తే కరెంట్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు మండలంలో ఎక్కడా కూడా బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేశులు రాధాకృష్ణ మేకలు పెద్దన్న మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనము గా అజయ్, జ్యోతిర్మయిల వివాహ వేడుక

- రాచానపల్లి ఏసుప్రభు మందిరంలో ఘనముగా వివాహ కార్యము
- శుభకార్యానికి ప్రముఖ అతిథులుగా విచ్చేసియున్న దేవుని బిడ్డలు
- ఏసు ఆశీర్వచనం పొందిన నూతన వధూవరులు




రాప్తాడు, ఆగష్టు 28 (అనంత ప్రభ
రాప్తాడు రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలో బళ్లారి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఏసుప్రభు మందిరంలో గురువారం రోజున అజయ్, జ్యోతిర్మయి ల వివాహ శుభకార్యము ఘనముగా జరిగినది. యేసు ఆశీర్వాచనం పొందియున్న అజయ్, జ్యోతిర్మయిల శుభ కార్యమునకు ప్రముఖ దేవుని బిడ్డలైన ఆర్.నెహెమ్యా నాగరాజు, పాస్టర్ జి.నవీన్ కుమార్, పాస్టర్,ఎనోషూ ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించియున్నారు. ఈ ఘనమైన శుభకార్యమునకు స్నేహితులు, బంధువులు, అధికముగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

## ఉరవకొండపట్టణంలో వాడేవాడల వినాయకుడి విగ్రహాలు.



ఉరవకొండ, ఆగష్టు 28 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో వాడవాడలా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి చవితి పండుగను రోజులపాటు యువత అంగరంగ వైభవంగా నిర్వహించారు.
ఉరవకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర. అంబేద్కర్ నగర్, గాంధీ చౌక్, ఇంద్రానగర్, డ్రైవర్ కాలనీ, శివరాం రెడ్డి కాలనీ, పాతపేట, గుంతకల్ రోడ్డు, పదే వార్డు, సాయి నగర్, సీసీ నగర్, కామన్నకట్ట, ప్రత్యేకమైన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు.
భాద్రపద మాసం శుక్ల చతుర్థి చవితినాడు వినాయక చవితి నిర్వహించడం పూర్వ సాంప్రదాయమని పలువురు పురోహితులు సూచించారు.
వినాయకుడి పూజలు దేవుడికి ఇష్టమైన వంటకాలు వండి కావలసిన పత్రాలు చేత వినాయక చవితి వ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.
అనంతరం భక్తాదులకు ప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించి రెండవ రోజు, మూడవ రోజు ,నాలుగవ రోజు, ఐదు రోజు అనంతరం వినాయకుడి విగ్రహాలనుమేళ తాళాలతో సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు నిర్వహించి చెరవులలో కుంటలలో నిమజ్జనం చేస్తారు.. పట్టణంలోని ఇంద్రానగర్ లంబోదర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 61 కేజీల భారీ లడ్డును కమిటీ సభ్యులు తయారు చేయించారు. ఈ లడ్డును గవిమఠంలో ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో ఉంచి పట్టణ వీధులలో మేళ తాళాల మధ్య ఊరేగించారు.
ఉరవకొండ సిఐ మహానంద, ఎస్సై జనార్దన్ నాయుడు ఆదేశాలను పాటించాలని ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి పండుగను నిర్వహించుకుని భక్తులు భక్తాదులు ఉత్సవ కమిటీ సభ్యులు సంహాయనం పాటించాలని సూచించారు.. వినాయక మండపాల వద్ద విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వినాయకుని వివిధ రంగాలతో పూలతో సుందరంగా అలంకరించారు. వివిధ కాలనీ మహిళలు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు

## పేదవారి కష్ట సమయంలో అండగా నిలిచి, మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, ఆగష్టు 28 (అనంత ప్రభ)
పేదవారికి కష్టసమయంలో అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు. మడకశిర ఎస్సీ కాలనీకి చెందిన జయమ్మ అనారోగ్య సమస్యలతో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల చేరారు. పరిస్థితి విషమించడంతో జయమ్మ ఈరోజు ఉదయం చనిపోయారు. పార్థివదేహాన్ని స్వగ్రామానికి చేర్చే స్థోమత లేక జయమ్మ కుటుంబసభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే గారి కార్యాలయానికి తెలియజేశారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు గారు జయమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడి మీకు నేనున్నా అని ధైర్యం చెప్పారు. జయమ్మ పార్థివదేహాన్ని స్వగ్రామానికి చేర్చేందుకు తన సొంతం ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేశారు. కష్టసమయంలో ఉన్న తమకు అన్నివిధాల అండగా నిలిచిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు గారికి జయమ్మ కుటుంబసభ్యులు కృత్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. జయమ్మ పార్థివదేహాన్ని స్వగ్రామానికి చేర్చారు. పేదవారి సమస్యల్లో సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుగారిని నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు

## తిమ్మాపురం, పి నారాయణపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




కూడేరు ఆగష్టు 28 (అనంత ప్రభ
కూడేరు మండలంలోని పి.నారాయణపురం, తిమ్మాపురం రైతు సేవ కేంద్రం పరిధిలో ఈ రోజు రైతుల అవగాహన కోసం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఇందులో అధికారులు కంది, వేరుశనగ, మొక్కజొన్నతో పాటు ఇతర పంటల పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.
ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంటలలో తగిన ఎరువుల వాడకం, పురుగుమందుల వినియోగం, వ్యాధి నిర్వహణ చర్యలపై సూచనలు ఇవ్వడంతో పాటు పంట బీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల లబ్ధిని పొందే విధానం గురించి వివరించారు. అలాగే వ్యవసాయ యంత్రీకరణ ద్వారా ఖర్చులు తగ్గించుకోవడం, దిగుబడులు పెంపుదలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సుభాకర్, ఏ ఈ ఓలు, వి ఏ ఏ లు రాజ్‌కుమార్, జైప్రకాష్ నారాయణ, పి.నారాయణపురం సర్పంచ్ హనుమంత రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## గణంగా వినాయకుని నిమజ్జనం



కూడేరు, ఆగష్టు 28 (అనంత ప్రభ
కుడేరు మండలం మరుట్ల 2 వ కాలనీలో వినాయకుని ఉత్సవ నిమర్జనాన్ని గ్రామంలో గణాంగ నిర్వహించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి,యువనాయకులు ప్రణయ్ రెడ్డి,మరుట్ల గ్రామ పంచాయతీ ప్రజల పై ఎల్లవేళలా విఙ్ఞ నాయకుని ఆశీర్వాదాలు ఉండాలని స్వామిని మ్రొక్కుకున్నారు.ఈ కార్యమం లో వైసీపీ నాయకులు దొంగల బయప రెడ్డి,ఈశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు మరియు యువకులు వంశీధర్ రెడ్డి,భాణోదయ రెడ్డి,తేజేశ్వర్ రెడ్డి,భౌతిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవము



ఆత్మకూరు, ఆగష్టు 28 (అనంత ప్రభ
ఆత్మకూరు మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం భాద్రపదమాస శుద్ధ షష్ఠి శుక్రవారం రోజున శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ
సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణమహొత్సవం నిర్వహించబడును.
. అలాగే ఉదయం 10:00 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించబడును .
పాలాభిషేకం టికెట్ -100 -00 ,
కల్యాణోత్సవం టికెట్ -600-00 .
సమయానికి ముందే సేవాటికెట్లు పొందవలెనని కోరుచున్నాము . భక్తాదులు పై కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రుకాగలరని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేశారు.

## సేనాతో సేనాని కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన జనసేన పార్టీ మండల కన్వీనర్ నాగేష్




కూడేరు, ఆగష్టు 28 (అనంత ప్రభ
జనసేన పార్టీ ఆదేశాల మేరకు కూడేరు మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ నాగేష్ గురువారం రోజున విశాఖపట్నం బయలుదేరి వెళ్లారు. అలాగే ఆగస్టు 30వ తేదీన విశాఖపట్నంలో జనసేన పార్టీ నిర్వహిస్తున్న సేనాతో సేనాని కార్యక్రమానికి మరియు త్వరలోనే డిప్యూటీ సీఎం జిల్లాల పర్యటన నిర్వహిస్తున్న కార్యక్రమాలపై అలాగే డిప్యూటీ సీఎం పవన్ నియోజకవర్గ వ్యాప్తంగా జన్మదిన వేడుకను ఎలా జరుపుకోవాలి అనే వాటిపై వైజాగ్ వెళ్ళినట్లు తెలుస్తుంది.



